# <u>పత్రికా ప్రకటన</u>

తేది.17.12.2017.

## ట్యాబ్‌లు దొంగిలించిన ముగ్గురు నిందితుల అరెస్ట్

***వారి వద్ద నుండి మొత్తం సుమారు రూ. 7 వేలు విలువ చేసే ట్యాబ్ స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.17.12.2017న గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి జైహింద్ కాంప్లెక్స్ ముందు అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ముగ్గురు నిందితులు కలసి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రకాశము రోడ్డులో మోటారు సైకిల్ ట్యాంక్ కవరులోని ట్యాబ్‌లు చోరీలకు పాల్పడి నట్లు వెల్లడి కావడంతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, **<u>వారి వద్ద నుండి రూ.7 వేలు విలువ చేసే లెనోవా ట్యాబ్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

**<u>అరెస్టు కాబడిన నిందితుల వివరాలు</u>**

1) విజయవాడ కొత్తపేటకు చెందిన చిల్ల అప్పన్న (21) (పాత నేరస్తుడు) చికెన్ షాపులో పని చేస్తాడు.

2) నెల్లూరు జిల్లా కలిగిరికి చెందిన సోము చోడా రెడ్డి (23) హోటల్లో కూలి పని చేస్తాడు.

3) విజయవాడ కొత్తపేటకు చెందిన కళ్యాణి సాయి కుమార్ (19) స్టీలు వస్తువులపై పేర్లు రాసే పని చేస్తాడు.

పై ముగ్గురు స్నేహితులు వీరు చిన్న తనం నుండి చెడు వ్యవసనాలకు అలవాటుపడి వాటిని తీర్చుకొను నిమిత్తం చిన్న తనం నుండి చిన్న చిన్న దొంగతనాలు చేస్తు వాటిద్వారా వచ్చే సంపాదనతో వారి వ్యసనాలను తీర్చుకునేవారు ఈ క్రమంలో ముగ్గురు నిందితులు కలసి 2016వ సంవత్సరం నవంబర్ నెలలో గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రకాశము రోడ్డులో ముగ్గురు కలసి తిరుగుతో ఏదైనా నేరం చేయాలని ఈ క్రమంలో ఒక షోరుం ఎదుట ఒక వ్యక్తి మోటారు సైకిలు పార్క్ చేసి ఆ మోటార్ సైకిల్ ట్యాంక్ కవరులో ట్యాబ్‌లను పెట్టి షోరుంలోకి వెళ్ళగా ముగ్గురు కలసి ఎవరు చూడకుండా మోటారు సైకిల్‌లోని ట్యాబ్‌లను దొంగలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.17.12.17న జైహింద్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతన్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, **<u>వారి వద్ద నుండి రూ.7 వేలు విలువ చేసే లెనోవా ట్యాబ్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--